Machilipatnam
vani sweets
వాణి స్వీట్స్
మచిలీపట్నం
నాణ్యత... నమ్మకంలో... నెంబర్ 1
నోరూరించే స్వీట్స్... వినాయక చవితి... దసరా... దీపావళి... సంక్రాంతి...
క్రిస్మస్... ఇలా అన్ని పండుగలకు స్పెషల్ స్వీట్స్... ఫ్రెష్‌గా లభించును
బందరు లడ్డు... హల్వా...
ఎన్నెన్నో రకాల స్వీట్స్‌కు ఫేమస్
ఫోర్ట్‌రోడ్ | బలరామునిపేట, మచిలీపట్నం.


# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 226

పేజీలు : 8 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

సోమవారం 15 జనవరి 2024



శుభాకాంక్షలు



కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం
ఉపాధ్యక్షులుగా నియమితులైన
మాకు అత్యంత ఆప్తులు.. స్నేహశీలి...
శ్రీ వరదా తాండవకృష్ణ గారికి
శుభాకాంక్షలు
మరియు జిల్లా లో ప్రజాప్రతినిధులకు,
ఆర్యవైశ్య సంఘీయులకు, అధికారులకు
సంక్రాంతి శుభాకాంక్షలు

శ్రీ వరదా తాండవకృష్ణ గారు
ఉపాధ్యక్షులు :
కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం

చల్లపల్లి మండల ఆర్యవైశ్య సంఘం
చల్లపల్లి శ్రీ ఆర్యవైశ్య సంఘం
చల్లపల్లి ఆర్యవైశ్య యువజన సంఘం
కృష్ణా జిల్లా



Happy Pongal

విజయవాడ నగరంలో
గోల్డ్ కోటెడ్ వెండి ఆభరణాలు
&
వెండి వస్తువులకు
చక్కని చిరునామా

SAMRAJYA
THE SILVER KINGDOM
వారి సంక్రాంతి స్పెషల్ ఆఫర్స్

గోల్డ్ కోటెడ్ వెండి ఆభరణాలు
1 గ్రాము రూ.250/-
కాని సామ్రాజ్యలో ఇప్పుడు కేవలం
రూ.150/- లు మాత్రమే

వెండి 1 గ్రాము
రూ.75/-
కాని సామ్రాజ్యలో ఇప్పుడు కేవలం
రూ.65/- లు మాత్రమే

* ఈ ఆఫర్ కేవలం ది.16.01.2024 వరకు మాత్రమే *

Samrajya The Silver Kingdom
Samrajya Line, Labbipet, M G Road, Vijayawada - 10
Shop Online : www.samrajyasilver.com | Call Us On : 9569 456 456



మండల ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు,
అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
సంక్రాంతి శుభాకాంక్షలు





యారం వనజ
అధ్యక్షులు : మండల ప్రజా పరిషత్
కర్లపాలెం

దాసరి రాంబాబు
ఎంపిడిఓ కర్లపాలెం
డిపివో ఇంచార్జ్ బాపట్ల



సంక్రాంతి
శుభాకాంక్షలు

సన్నిధి నాగ సాయి శ్రీనివాస్ (సాయి)
అధ్యక్షులు :
కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం

చక్కా చెన్నకేశవరావు
గౌరవాధ్యక్షులు :
కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం

వెంట్రప్రగడ వీరాంజనేయులు
వర్కింగ్ ప్రెసిడెంట్ :
కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం

మాకు అత్యంత ఆప్తులు...
సేవా భావం వున్న వారు..
కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం
అధ్యక్షులు గా
సన్నిధి నాగసాయి శ్రీనివాస్ (సాయి),
గౌరవాధ్యక్షులు గా
చక్కా చెన్నకేశవరావు,
వర్కింగ్ ప్రెసిడెంట్ గా
వెంట్రప్రగడ వీరాంజనేయులు,

వేముల శ్రీనివాస్
ప్రధాన కార్యదర్శి :
కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం
ప్రా॥ వాసవి క్లాత్ ఎంపోరియం
మచిలీపట్నం

ఘంటసాల రాజమోహనరావు
(కన్నయ్య)
కోశాధికారి :
కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం

ప్రధాన కార్యదర్శి గా వేముల శ్రీనివాస్, కోశాధికారి గా ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య) లు
నియమితులైన సందర్భంగా శుభాభినందనలు మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

మిత్రబృందం - కృష్ణా జిల్లా


సంక్రాంతి శుభాకాంక్షలు
విశ్వగాయత్రి
వాస్తు-జ్యోతిషాలయం
వి. అనిల్ కుమార్
సిద్ధాంతి
S/o.వి.వెంకటేశ్వరరావు, APHB న్యూకాలనీ, MIG-66,
ఫేజ్-2, మచిలీపట్నం, Cell:9603304404
E-Mail:anilkumarsidhanti@gmail.com


మా కస్టమర్లకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
సంక్రాంతి శుభాకాంక్షలు
కాంచిపురం పట్టు కోవెల
ESTD 1950
RL
రామ లక్ష్మణ
క్లాత్ స్టోర్స్
రాబర్ట్‌సన్ పేట, పట్టాభి మార్కెట్, మచిలీపట్నం


సంక్రాంతి
శుభాకాంక్షలు
కస్టమర్లకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, ప్రజలకు
భోగి, సంక్రాంతి, కనుమ
శుభాకాంక్షలు
BUSETTY
JEWELLERS | SINCE 1937
EXCLUSIVE DIAMOND STORE IN RAYALASEEMA REGION
Dhanalaxmi Arcade, Main Bazaar, PRODDATUR
BSR DIAMONDS
BSR PLATINUM DUSK
Busetty Tejonath : 9885097300
Busetty Koushik : 9963147888
బుశెట్టి రాంమోహన్ రావు
అధ్యక్షులు : ప్రొద్దుటూరు ఆర్యవైశ్య సభ
కడప జిల్లా


సంక్రాంతి శుభాకాంక్షలు
తెలుగు రాష్ట్రాల ప్రజలకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
సంక్రాంతి
శుభాకాంక్షలు
బండారు సుబ్బారావు,
ఛైర్మన్
An ISO 9001 : 2008 Company
SEALWEL
CORPORATION PRIVATE LIMITED
TURNKEY ELECTRIFICATION PROJECTS
Reg. Office :
Sanjeeva Reddy Nagar Colony,
HYDERABAD.


సంక్రాంతి
శుభాకాంక్షలు
SRI VASAVI
INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY
Approve by AICTE, New Delhi & Affiliated to Kakinada
We pride in declaring
our Institute is Accredited with
NBA
NATIONAL BOARD OF ACCREDITATION
A
NAAC
COURSES OFFERED
M.Tech : CSE, ECE (VLSI)
B.Tech : CIVIL, MECH, CSE, ECE, CMS
Diploma : CIVIL, MECH, ECE, CSE
COLLEGE CODE
SVIET
Nandamuru,Pedana Mandal, Krishna Dist - 521369,
Ph : 08672 - 241381, 9490754791 to 94, Website : www.sviet.edu.in

# సీఎం క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

● రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి సంక్రాంతి శుభాకాంక్షలు



**తాడేపల్లి,కలంకౌంటర్ :** సంప్రదాయ పంచెకట్టుతో సతీసమేతంగా వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న సీఎం వైఎస్ జగన్ తాడేపల్లిలో సీఎం క్యాంప్ కార్యాలయం గోశాల వద్ద వైభవంగా జరిగిన సంబరాలు, గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా వేడుకలు, పూర్తిగా పల్లె వాతావరణం, అభివృద్ధి కార్యక్రమాలు ఉట్టిపడేలా ఏర్పాట్లు వందేళ్ళ క్రితం తిరుమల ఏ విధంగా ఉండేదో అదే తరహాలో ప్రత్యేకంగా సెట్టింగ్ సీఎం దంపతులకు పూర్ణకుంభ స్వాగతం పలికిన అర్చకులు, గంగిరెద్దులకు సారెను సమర్పించడం, భోగిమంటలు, గోశాలలోని గోవులకు ప్రత్యేక పూజలు, హరిదాసుల కీర్తనలు, పిండివంటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల సంక్రాంతి నృత్యాలతో వైభవంగా వేడుకలు ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు హాజరైన డిప్యూటీ సీఎంలు కొట్టు సత్యనారాయణ, నారాయణ స్వామి, మంత్రి ఆదిమూలపు సురేష్, వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ.సుబ్బారెడ్డి, ఎంపీ నందిగం సురేష్, పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు.

# మోపిదేవి స్వామి వారిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి..



**మోపిదేవి,కలంకౌంటర్ :** కృష్ణాజిల్లా మోపిదేవిలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్న హైకోర్టు జస్టిస్ వి శ్రీనివాస్. ఆలయ అధికారులు, ఆలయ వేద పండితులు నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్యేశ్వర శర్మ, ఆలయ అర్చక స్వాములు ఘన స్వాగతం పలికారు. తొలుత ఆలయ ఆవరణలో గల స్వామి వారి నాగపట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు, ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జస్టిస్ వి శ్రీనివాస్ ని ఆలయ సహాయ కమీషనర్ నల్లం సూర్యచక్రధరరావు ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామి వారి చిత్రపటం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు మోపిదేవి ఎస్సై సత్యనారాయణ పాల్గొన్నారు.

# సంక్రాంతి సంకల్పంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్

● రాష్ట్రానికి పట్టిన కీడు, పీడను భోగిమంటల్లో వేశాం ● జగన్ విధ్వంస పాలన మొదలు పెట్టిన అమరావతి నుంచే త్వరలో సంక్షేమ పాలన ● రాజధాని రైతుల త్యాగం, పోరాటం వృధా కాదు ● అమరావతే రాజధాని : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ● టీడీపీ-జనసేన ప్రభుత్వంలో వచ్చే ఏడాది సంక్రాంతి చేసుకుందాం : జనసే అధినేత పవన్ కళ్యాణ్ ● 'తెలుగుజాతికి స్వర్ణయుగం-సంక్రాంతి సంకల్పం' భోగి మంటల కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ● వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాల ఉత్తర్వులను భోగి మంటల్లో వేసిన ఇరువురు నేతలు









**అమరావతి,కలంకౌంటర్ :** 'పండుగ భోగి. .పాలకుడు మానసిక రోగి. ప్రజావేదిక కూల్చివేతతో రాష్ట్రంలో విధ్వంసానికి జగన్ నాంది పలికారు. దేవతల రాజధాని అమరావతిని రాక్షసులు చెరబట్టారు. ప్రజా సంక్షేమ పాలన మళ్లీ అమరావతి నుండే ప్రారంభం అవుతుంది. రాష్ట్రంలో సంపద సృష్టించడమే టీడీపీ-జనసేన లక్ష్యం' అని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాజధాని గ్రామమైన మందడంలో ఆదివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. 'తెలుగుజాతికి స్వర్ణయుగం-సంక్రాంతి సంకల్పం' పేరిట గోల్డెన్ రోల్ స్కూల్ ఆవరణలో భోగి మంటల కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజా వ్యతిరేక నిర్ణయాల ఉత్తర్వులను భోగి మంటల్లో వేసి నిరసన తెలిపారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కు రాజధాని ప్రాంత రైతులు గంగిరెద్దులు, పొంగళ్లతో ఘనస్వాగతం పలికారు. మహిళలు వేసిన ముగ్గులను ఇరు నేతలు కాసేపు తిలకించారు. భోగి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ

**అడుగడుగునా రాజధాని రైతులకు అవమానం..** సంక్రాంతి పండుగ రాజధానిలో జరుపుకోవడం సంతోషంగా ఉంది. ఒకవైపు సంతోషం..మరోవైపు బాధ కూడా ఉంది. మళ్లీ భవిష్యత్తు మనదే.. అమరావతి కేంద్రంగా రాష్ట్రంలో త్వరలో పరిపాలన జరుగుతుంది. సంక్రాంతి అనగానే మనకు గుర్తొచ్చేది పాడి పంటలు. ఇంటికి వచ్చిన బంధువులతో కుటుంబ సమేతంగా సంక్రాంతి జరుపుకుంటాం. మీ-రు ఎక్కడ ఉన్నా సంక్రాంతికి నారావారిపల్లె రావాలని నా సతీమణి 30 ఏళ్ల క్రితం చెప్పింది. పాతవస్తువులు, పనికిరానివి భోగిలో వేసి పాపాలు తొలగిపోవాలని కోరుకుంటాం. ప్రభుత్వ అసమర్థత, విధ్వంస విధానాల వల్ల ప్రజలు వెనక్కి వెళ్లిపోయారు. 45 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా..కానీ ఇలాంటి సీఎంను ఎప్పుడూ చూడలేదు.. అన్నింటినీ నాశనం చేశాడు..దానికి ఉదాహరణ అమరావతి రాజధానే. పగవాళ్లు కూడా పడనన్ని ఇబ్బందులు భూములిచ్చిన రైతులు పడ్డారు..అడుగడుగునా అవమాన పడ్డారు. రాష్ట్ర రాజధాని కోసం 35 వేల ఎకరాలు భూమి ఇచ్చారు. ఉదారంగా ముందుకు వచ్చి భూములిచ్చిన మిమ్మల్ని రాజధానిలో భాగస్వామ్యం చేసి పేదరికం నుండి బయటకు తీసుకురావాలని చూశాను..కానీ ప్రభుత్వం మారడంతో అనుకున్నది జరగలేదు.

**వైసీపీకి కౌంట్ డౌన్ ప్రారంభం..** భోగిలో చీకటి జీవోలన్నీ తగలబెట్టాం. రాష్ట్ర రాజధానిగా రాజధాని అమరావతే ఉంటుంది. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికి, సంపద సృష్టించే కేంద్రంగా అమరావతి మారుతుంది. రాష్ట్ర ప్రజలకు అందించే సంక్షేమ పాలన ఇక్కడి నుండే ప్రారంభమవుతుంది. అమరావతి దేవతల రాజధాని..దాన్ని రాక్షసుడు చెరబట్టాడు. 87 రోజులే ఉంది..ఇక్కడి నుండే కౌంట్ డౌన్ ప్రారంభమైంది. రాష్ట్రానికి శుభగడియలు తలుపు తడుతున్నాయి. రా జకీయ హింస, అ క్రమాలు, మోసపు హామీలు, అధికార మదం, జగన్ అహంకారాన్ని కూ డా భోగిలో తగలబెట్టాం. ధరల పెరుగుదల పేదలను పట్టి పీడిస్తోంది. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా వారిని రోడ్డుపై నిలబెట్టా రు..ఇది ప్రభుత్వ అహంభావం. యువతకు ఉపాధి కల్పించే బాధ్యత టీడీపీ-జనసేన ప్రభుత్వం తీసుకుంటుంది. ఒక పక్క భోగి..రేపు సంక్రాంతి. సంక్రాంతికి మళ్లీ వెలుగులు రావాలని పెద్దలకు పూజలు చేస్తాం. కనుమ రోజు పశువులకు పూజలు చేసి పశుసంపద పెరగాలని ఆకాక్షిస్తాం. సుసంపన్నమైన సాంప్రదాయం తెలుగు వారి సొంతం.

**పేదవాడు పండుగ చేసుకోలేని పరిస్థితి..** పండుగ కూడా సరిగా జరుపుకోలేని పరిస్థితిలో పేదలు ఉన్నారు. 6 రకాల వస్తువులతో మన ప్రభుత్వంలో సంక్రాంతి కానుకు ఇచ్చాం. ముస్లింలకు రంజాన్ తోఫా, క్రైస్తవులకు క్రిస్మస్ కానుక అందించాం. వాటిని ఈ ప్రభుత్వం రద్దు చేసింది..పండుగ జరుపుకోలేనంతగా నిత్యవసర సరుకుల ధరలు పెరిగాయి. పెట్రోల్, డీజల్, విద్యుత్, పన్నుల మోత మోగిపోతోంది. రాష్ట్రంలో ప్రభుత్వ బాదుడు దెబ్బకు పేదవాడు బతికే పరిస్థితి లేదు. రూ.10 ఇచ్చి వంద దోచుకుంటున్నాడు .టీడీపీ-జనసేన వచ్చాక రూ.15 ఇచ్చి దాన్ని రూ.100 చేసే విధానం తీసుకొస్తాం. వందను వెయ్యి...వెయ్యిని పది వేలకు పెంచేలా..సంపద సృష్టికి చర్యలు చేపడతాం. రాజధానికి ఇచ్చిన 35 వేల ఎకరాల భూమిలో రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర ప్రైవేట్ సంస్థలకు ఇచ్చే భూమి పోగా..ఇంకా 8 వేల ఎకరాలు మిగులుతుంది. ఈ 8 వేల ఎకరాలను కొద్దికొద్దిగా అమ్ముకుంటే లక్షకోట్ల సంపద వస్తుంది. ఎకరా రూ.30 కోట్లకు అమ్మితే రూ.3 లక్షల కోట్ల సంపద వస్తుంది. హైటెక్ సిటీ ఎదురుగా 25 ఏళ్ల క్రితం ఎకరా లక్ష ఉండేది..ఇప్పుడు వంద కోట్లు అమ్ముతోంది. ఇది సంపద సృష్టించే మార్గం.

**ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసానికి నాంది..** కూల్చడం తప్ప..నిర్మిచడం తెలియని వ్యక్తి జగన్. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేదు..పంట కొనుగోలు చేయడం లేదు..వరదలు వస్తే వారివైపు చూడటం లేదు. రాష్ట్రంలో 466 మండలాల్లో కరువు వస్తే...106 మండలాల్లోనే ఉంది అని చెప్పి కేంద్ర సాయం కూడా తీసుకోలేదు. మనం కట్టిన అసెంబ్లీలో సమావేశాలు, సచివాలయంలో మంత్రిమండలి నిర్వహిస్తున్నారు. హైకోర్టు భవనం కూడా నిర్మించాం. రాజధానిలో ఐదేళ్ల క్రితం కట్టిన బిల్డింగులు చూస్తే బాధ, ఆవేదన కలుగుతోంది. రోడ్లను కూడా తవ్వుకుపోతున్నారు. హైకోర్టు జడ్జిల కోసం నిర్మించిన ఇళ్లను కూడా పూర్తి చేయలేదు.


బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు
సంక్రాంతి శుభాకాంక్షలు
పెండేల. సాంబశివరావు
అధ్యక్షులు : ఆర్యవైశ్య సంఘం
కురిచేడు, ప్రకాశం జిల్లా




# అయోధ్య శ్రీరాములు వారి శోభాయాత్ర



**కారంపూడి (పల్నాడు జిల్లా),కలంకౌంటర్ :** కారంపూడి మండలం లోని బట్టువారి పల్లె గ్రామంలో అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర కమిటీ నుండి వచ్చిన అక్షితలు మరియు పాంప్లెట్లు ను శ్రీరాముల వారి దేవాలయం నుండి ఉత్సవ మూర్తులతో ఊరేగింపుగా కోలాట భజన బృందంతో జై శ్రీరామ్ అనే నినాదంతో గ్రామంలో వాడవాడలా శోభాయాత్ర నిర్వహించి గ్రామంలోని ప్రతి ఇంటి నుండి వారుపోసి కొబ్బరికాయలు కొట్టి శోభాయాత్రలో పాల్గొన్నారు.






రాష్ట్ర ప్రజలకు, బంధుమిత్రులకు,
శ్రేయోభిలాషులకు
సంక్రాంతి శుభాకాంక్షలు
కొత్తగుండ్ల నరసింహారావు
వైఎస్సార్‌సీపీ పట్టణ పార్టీ కన్వీనర్
మండల ఆర్యవైశ్య సంఘము నాయకులు,
గంపలగూడెం, ఎన్.టి.ఆర్. జిల్లా.



మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
సంక్రాంతి శుభాకాంక్షలు
వంశీ జ్యూయలర్స్
గోల్డ్, సిల్వర్ మర్చంట్స్ & బ్యాంకర్స్
డైమండ్ బజార్, మచిలీపట్నం
ప్రొ: అన్నం రామకృష్ణ బాబూరావు

శ్రీ వెంకటేశ్వర జనరల్ స్టోర్స్
శెట్టి గారి షాపు
మా వద్ద నాణ్యమైన పచారి సరుకులు లభించును
గొడుగుపేట, మచిలీపట్నం


# అయోధ్య రామ మందిరం నుండి వచ్చిన అక్షింతలు ఇంటింటికి పంపిణీ



**పెడన (కృష్ణా జిల్లా),కలంకౌంటర్ :** పెడన పట్టణంలోని 23వ వార్డు బ్రహ్మపురం నందు ఆదివారం అయోధ్య రామ మందిరం నుండి వచ్చిన అక్షింతలను బ్రహ్మపురం శ్రీ రామలింగ చౌడేశ్వరి భజన గుడి పరిధిలో ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లలిత పారాయణం భక్త బృందం వారు పూలు,గాజులు పంపిణీ చేశారు. జైశ్రీరామ్ నినాదంతో బ్రహ్మపురంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో లలితా పారాయణ భక్తబృంద మరియు బ్రహ్మపురం రామలింగ చౌడేశ్వరి భజన గుడి కమిటీ మరియు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు


సంక్రాంతి శుభాకాంక్షలు
రాము డెకరేషన్స్
డెకరేటర్ : బి. రాము
కరెంటు కాలనీ, రాజుపేట, మచిలీపట్నం

# విద్యారంగానికి అధిక ప్రాధాన్యం: చంద్రబాబు



**విజయవాడ,కలంకౌంటర్ :** విద్యారంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను రామకృష్ణ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ మెరుగుకు అధిక ప్రాధాన్యం ఇస్తామని అందుకే ఇంట్లో చదువుకునే పిల్లలందరికీ నెలకు రూ.1500 మ్యానిఫెస్టోలో ప్రకటించామని అన్నారు. విద్యా క్షేత్రం మెరుగుకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని రాబోయే కాలంలో రాష్ట్రానికి అంతా మంచే జరగడానికి ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. వారంలో సి పి యస్ రద్దు చేస్తామన్న వారు రద్దు చేయక పోగా జిపియస్ మహమ్మారిని మాపై రుద్దారని, వేల కోట్లు బకాయిలు చెల్లించ కుండా పెండింగ్ లో ఉన్నాయని, డి యస్ సి ఊసే లేదని, 117 జి ఓ రద్దు చేస్తేనే ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలు వస్తాయని అదే విధంగా మునిసిపల్ విలీనం జి ఓ 84 వలన మునిసిపల్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్రంగా నష్ట పోతున్నారని రద్దు చేయాలని ఎయిడెడ్ విద్యా సంస్థల విలీనం శ్యాస్త్రీయ బద్దంగా జరుగలేదని ఇలాంటి అనేక సమస్యలను వారి దృష్టికి తేవడం జరిగింది. వారు సమస్యలు సావధానంగా విని మెరుగైన నాణ్యమైన విద్యను అందించడం ప్రభుత్వం బాధ్యత అని విద్యారంగం మెరుగుకు అధిక ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.తొలుత నారా చంద్ర బాబు నాయుడు గారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి తదుపరి 2024 నోబుల్ టీచర్స్ అసోసియేషన్ డైరీ, జంత్రీ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. డైరీ ఆవిష్కరణ లో మాజీ ఎం ఎల్ సీ డాక్టర్ ఏ యస్ రామకృష్ణ , మూకల అప్పారావు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, చుండి పద్మావతి రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మైనారిటీ కన్వీనర్ షేక్ ముజాయుద్దీన్, రాష్ట్ర సహాధ్యక్షులు జె శ్రీనివాస రావు, ఎన్ టీ ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్న వేంకటేశ్వర రావు, ఆఫీస్ కార్యదర్శి యస్ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.




పొంగల్ వేడుకలకు పంచెకట్టుతో హాజరైన ప్రధాని మోదీ..

కేంద్రమంత్రి మురుగన్ నివాసంలో మోదీ ప్రత్యేక పూజలు సంప్రదాయ వస్త్రధారణతో వచ్చిన ప్రధాని

ఈ పండుగ ప్రజలందరికీ సుఖశాంతులు తీసుకురావాలని ఆకాంక్ష

–న్యూఢిల్లీ, కలంకౌంటర్ :

# మీట్ విత్ ద లీడర్స్ కార్యక్రమంలో టిడిపి నేతలు

**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు మండలంలోని మహాదేవ పురం గ్రామ యువత ఆధ్వర్యంలో మీట్ విత్ ద లీడర్స్ కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం నిర్వహించారు. పట్టణంలోని జి ఎస్ ఆర్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ హాజరయ్యారు. ముందుగా యువత ఆధ్వర్యంలో నాయకులకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం నాయకులు, యువకులతో అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ, గ్రామాల నుంచి బయటికి వెళ్లి వివిధ రంగాల్లో స్థిరపడిన వారంతా, గ్రామంలో అభివృద్ధి, సేవా కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఏ రూపంలోనైనా సరే, సొంతూరి రుణం తీర్చుకునేలా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఏ సమస్య ఉన్నా తనను నేరుగా కలవచ్చని నాగేశ్వరరావు సూచించారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ యువత తలచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో మార్పు కోసం యువత గట్టిగా పోరాడాలని సూచించారు. చంద్రబాబు నాయుడు అవసరం రాష్ట్రానికి ఎంతో ఉందన్న విషయాన్ని



గుర్తించి, ఈ వంద రోజులు సైనికుల్లా పనిచేసి తెలుగుదేశం పార్టీ విజయంలో పాలుపంచుకుందామని అన్నారు. మహాదేవపురం గ్రామ అభివృద్ధి కోసం తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, నిర్వాహకులు గుళ్లా సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టా హరికృష్ణ, నాయకులు చిట్టా బాబురావు, ఓరుగంటి రమణయ్య, ఓరుగంటి శేషారావు, ముప్పరాజు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# భోగి పండగ వేడుకలలలో పాల్గొన్న రాష్ట్ర మాజీమంత్రి, వైసీపీ నాయకులు శిద్దా రాఘవరావు దంపతులు..

**ఒంగోలు, కలంకౌంటర్ :** లాయర్ పేట లోని వారి నివాసంలో జరిగిన భోగి పండగ వేడుకలలో కుటుంబ సభ్యులతో కలసి భోగి వేడుకలలో పాల్గొన్న శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మీ పద్మావతి దంపతులు.ఈ సందర్భంగా శిద్దా రాఘవరావు దంపతులు,టీటీడీ బోర్డ్ సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ దంపతుల తో కలసి సంప్రదాయ పద్దతిలో భోగి మంటలు వేసి అగ్ని దేవునికి,సూర్య భగవానునికి నమస్కారం చేసుకున్నారు.గంగిరెద్దులకు వస్త్రాలు సమర్పించారు.అనంతరం శిద్దా రాఘవరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ సంక్రాంతి పండగ అందరికి శుభం కలిగించాలని,పాడి పంటలు, అష్టైశ్వర్యాలు, భోగభాగ్యలతో సుఖ సంతోషాలతో ఉండాలని,నూతన సంవత్సరం, సంక్రాంతి పండగ అందరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తున్నట్లు శిద్దా రాఘవరావు దంపతులు తెలిపారు. ఈ వేడుకలలో రావిపూడి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్, జర్నలిస్ట్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీ విజేతలకు బహుమతి ప్రధానం

● విజేతలకు బహుమతులు అందించిన డిఎస్పీ



**అవనిగడ్డ,కలంకౌంటర్ :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక పోలీస్ స్టేషన్ ప్రక్కన పోలీసులు, జర్నలిస్టులకు నిర్వహించి షటిల్ బ్యాడ్మింటన్ పోటీ విజేతలకు డిఎస్పీ పి ముర ళీధర్ ఆదివారం బహుతులు అందించారు. సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో సర్కిల్ పరిధిలోని పోలీసులు, జర్నలిస్టులకు షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. నాకౌట్ పద్ధతిన పోలీసుల నుంచి నాలుగు. జర్నలిస్టుల నుంచి నాలుగు టీంలు పోటీ పడ్డాయి. ఫైనల్లో పోలీస్ ల నుంచి హేమంత్, నాగబాబు, జర్నలిస్టుల నుంచి యర్రంశెట్టి సుబ్బారావు. తేజ పోటీ పడ్డారు. హేమంత్, నాగబాబు విన్నర్ గా నిలవగా. సుబ్బారావు, తేజ రన్నర్ గా నిలిచారు. విజేతలకు డిఎస్పీ మురళీధర్ ట్రోఫీతో పాటు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎల్ రమేష్, ఎస్ఐ జి రమేష్ పాటు అవనిగడ్డ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అప్పికట్ల శ్రీనివాసరావుతో పాటు సర్కిల్ పరిధిలోని పోలీసులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# చంద్రబాబు కు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ ఆసాది శ్రీనివాసులు




**తిరుపతి,కలంకౌంటర్ :** సంక్రాంతి పర్వదినం సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ని నారావారిపల్లి లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్ష్యులు సింగంశెట్టి సుబ్బరామయ్య, చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గం బడుగు బలహీన వర్గాల యువ నాయకులు డాక్టర్ ఆసాది శ్రీనివాసులు.



# సి ఎం కు శుభాకాంక్షలు తెలిపిన జెడ్పి చైర్మన్ ఉప్పాల హారిక రాము

–విజయవాడ,కలంకౌంటర్ :




# నేడు స్పందన కార్యక్రమం రద్దు - ఎస్పీ మలిక గర్గ్



**ఒంగోలు, కలంకౌంటర్ :** నేడు సంక్రాంతి పండుగ సెలవు దినం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే పోలీస్ స్పందన కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయడమైనదని ప్రకాశం జిల్లా ఎస్పీ మలిక గర్గ్ ఐపీఎస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి దూర ప్రాంతాల నుంచి ఎవరు రావద్దని జిల్లా ఎస్పీ తెలియజేసారు.

# ఎంపీ కి జనసేన నేతలు అభినందనలు



**గుంటూరు,కలంకౌంటర్ :** జనసేన లో చేరబోతున్న మచిలీపట్నం లిఎంపి బాలశౌరి ని కలిసి అభినందించిన జనసేన పార్టీ గుంటూరు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు హనుమంత రావు, ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు




## క్రీస్తు బాప్టిస్ట్ సంఘం చర్చికి శ్యామ్ కిషోర్ విరాళం



**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి పంచాయతీలోని బోడగుంట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న క్రీస్తు బాప్టిస్ట్ సంఘం చర్చికి శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు విరాళాన్ని అందజేశారు. చర్చి నిర్మాణానికి తన వంతుగా శ్యామ్ కిషోర్ ఆదివారం 15 వేల రూపాయలను సంఘం చైర్మన్ తేళ్ల బాబు, కార్యదర్శి కొమ్ము లాభాను లకు అందించారు. చర్చి నిర్మాణానికి తన వంతు సహకారం అందించిన శ్యామ్ కిషోర్ ను ఈ సందర్భంగా గ్రామస్తులు పూలమాలలు, దుషాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం శ్యామ్ కిషోర్ చర్చి నిర్మాణపు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తోట నరసింహా నాయుడు, వెంకటాపురం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కొక్కిలిగడ్డ వరుణ్, సంఘం సభ్యులు కొక్కిలిగడ్డ రమేష్ బాబు, కొమ్ము ఇస్సాకు, అనపర్తి ప్రసాద్, సిహెచ్ యోబు, బ్యాంకు మేనేజర్ కొమ్ము భాగ్యరాజు, గ్రామస్తులు వంగివరపు శ్రీకాంత్, మోటుపల్లి వికాస్, బేతపూడి కిషోర్ లతో పాటు మహిళలు పాల్గొన్నారు.

# సిఎం జగన్ కు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన పేర్ని కిట్టు





**మచిలీపట్నం, కలంకౌంటర్ :** తాడేపల్లి లో ముఖ్యమంత్రి జగన్ ను కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మచిలీపట్నం వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి పేర్ని కృష్ణ మూర్తి (కిట్టు).

## భోగి పండుగలో కాగిత కృష్ణ ప్రసాద్



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** బంటుమిల్లి మండలంలో గ్రామ గ్రామాన సంక్రాంతి పండుగలు తొలిరోజు భోగి పండుగను ఆదివారం ప్రజలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. నాగేశ్వరావుపేట గ్రామంలో తెలుగుదేశం పార్టీ పెడన నియోజకవర్గం ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ గ్రామంలో యువకులు వేసిన భోగి మంటలను కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన ఈ నూతనసంవత్సరంలో ప్రజలు నూతన ఉత్సాహంతో సుఖ సంతోషా లతో ఆయురారోగ్య ఐశ్వర్యాలతో తులతూగాలని రాష్ట్రంలో కీడుతో లాగాలి.. ఏపీ వెలగాలి అని కాగిత కృష్ణ ప్రసాద్ ఆకాంక్షించారు.

## రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే చంద్రబాబు పాలన రావాలి

● తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబు రాజేంద్రప్రసాద్.



**ఉయ్యూరు,కలంకౌంటర్ :** భోగి పండుగ సందర్భంగా ఉయ్యూరు లోని రాజేంద్రప్రసాద్ నివాసం వద్ద ఏర్పాటుచేసిన భోగిమంటల్లో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన చీకటి జీవోల్ని తగలబెడుతూ జగన్ పాలన పోయి చంద్రబాబు పాలన వస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందన్న రాజేంద్రప్రసాద్. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలలుగా ఆంధ్ర రాష్ట్రంలో చీకటి రోజులు నడుస్తున్నాయని, ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ తుగ్లక్ పరిపాలతో ఈ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భ్రష్టు పట్టించారని, మన బిడ్డల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధిలో, సంక్షేమంలో ముందుంటుందని రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు మాజీ సర్పంచ్ యలమంచిలి భ్రమరాంబ , తెలుగుదేశం పార్టీ నాయకులు మిక్కిలినేని రామ్మోహన్తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన తిరుప్పావై ప్రవచన యజ్ఞం



**కందుకూరు,కలంకౌంటర్ :** శ్రీరంగనాథుడిలో గోదాదేవి ఐక్యమైపోవడంతో తిరుప్పావై వ్రతం ముగిసిందని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసములు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. గత నెల రోజులుగా గాంధీ రోడ్ లోని గీతా మందిరంలో ఆనందమయి ఆధ్యాత్మిక పీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తిరుప్పావై పాశుర ప్రవచన యజ్ఞం 30 పాశురం ప్రవచనంతో ముగిసింది. పూమాలలు మార్పిడి చేసి గోదా శ్రీరంగనాథుల కల్యాణం జరిపించారు. ఈ సందర్భంగా నెల రోజులపాటు ప్రవచనాన్ని చేసిన పొన్నూరు వేంకట శ్రీనివాసులు గీతా మందిరం అధ్యక్షులు తాతా శ్రీనివాసులు, సూపర్ బజార్ మాజీ చైర్మన్ తాతా ప్రసాద్, గీతా మందిరం భక్త బృందం ఘనంగా సత్కరించారు. శ్రీకృష్ణుడి విగ్రహానికి భోగిపళ్లు సమర్పించి చిన్నారులకు భోగిపళ్లు పోసి ప్రవచకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు, పద్మావతి దంపతులు ఆశీర్వదించారు.

## సంక్రాంతి పర్వదినం సందర్భంగా పేద పిల్లలకు నూతన వస్త్రాల బహూకరణ





**కందుకూరు, కలంకౌంటర్ :** మానవసేవే మాధవసేవ అంటూ నిరంతరం పేదవారి అవసరాల ను తీర్చే దిశగా లిశ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి ఆధ్వర్యంలో ఆదివారం లిశ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యులలి సహకారంతో కందుకూరు ఊరి బయట ఉన్న కొంతమంది పేద పిల్లల కు సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముందుగానే వాళ్లకి నూతన వస్త్రాలను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినం సందర్భంగా మనతో పాటు పేదవారు కూడా నూతన వస్త్రాలు ధరించి సంక్రాంతి పండగ చేసుకోవాలనే మంచి సంకల్పంతో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ వారు నూతన వస్త్రాలను అందజేయడం ఓ గొప్ప కార్యక్రమమని అన్నారు. ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నారని అన్నారు. .ఈ కార్యక్రమంలో లిశ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవాహృదయ రవ్వా శ్రీనివాసులు (ఎల్ ఐ సి ఏజెంట్ ),సభ్యులు, ఇన్నమూరి శ్రీనివాసులు,చీదెళ్ళ కృష్ణ, చక్కా చైతన్య గుప్తా,నూకల సుబ్బారావు పాల్గొన్నారు.

## విప్లవ వీరుడు అల్లూరి అందరికీ ఆదర్శం - శిద్దా సుధీర్ కుమార్



**ఒంగోలు, కలంకౌంటర్ :** విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అందరికీ ఆదర్శం అని టీటీడీ పాలక మండల సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ అన్నారు. వన్ కన్వెన్షన్ వద్ద మన్యం వీరుడు స్వాత్రంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతారామరాజు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న టీటీడీ ట్రస్ట్ బోర్డు సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ . ఈ సందర్భంగా శిద్దా సుధీర్ కుమార్ వైసీపీ యువ నాయకులు బాలినేని ప్రణీత్ తో కలసి అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రకాశం జిల్లా శ్రీ అల్లూరి సీతారామరాజు సేవా సమితి అధ్యక్షులు వి.వాసు,వంగవీటి మోహన్ రంగా సేవాదళ్ అధ్యక్షులు రావూరి బుజ్జి తదితరులు టీటీడీ బోర్డు సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ కు మెమెంటో అందచేసి శాలువాతో సత్కరించారు.

## శ్రీ గోదా దేవి రంగనాయకుల స్వామి కళ్యాణ మహోత్సవం



**కారంపూడి( పల్నాడు జిల్లా),కలంకౌంటర్ :** కారంపూడి పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా అర్చకులు కమందూరి సత్యనారాయణ ప్రసాదాచార్యులు పర్యవేక్షణలో శ్రీ గోదా దేవి రంగనాయకుల స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.












తిరువూరు శ్రీ వెంకటాచలస్వామి ఆలయంలో ధనుర్మాస కార్యక్రమాల ముగింపు సందర్భంగా ఆదివారం గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్న భక్త బృందం.
–తిరువూరు (ఎన్ టీ ఆర్ జిల్లా),కలంకౌంటర్ :



తిరువూరు రాజుపేట వీరాంజనేయ స్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణం..
–తిరువూరు (ఎన్ టీ ఆర్ జిల్లా),కలంకౌంటర్ :



స్థానిక అయిదు రోడ్లు సెంటర్ లో మాజీ మున్సిపల్ చైర్మన్ మోట మర్రి బాబాప్రసాద్, కార్పొరేటర్ దీంటకుర్తి సుధాకర్ ఆధ్వర్యంలో భోగి వేడుకలు నిర్వహించారు
–మచిలీపట్నం,కలంకౌంటర్ :

## ఉపాధ్యక్షుడుగా పిచ్చేశ్వరరావు




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కృష్ణాజిల్లా ఆర్య వైశ్య సంఘం ఉపాధ్యక్షులుగా పమిడిముక్కల మండలం గడ్డిపాడు గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు యెండూరి పిచ్చేశ్వర రావు ని నియమించినట్లు ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు సన్నిధి నాగ సాయి శ్రీనివాస్ (సాయి) ఒక ప్రకటన లో తెలిపారు.

## చిన్నారులకు భోగి పండ్లు





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో భోగి సందర్భంగా చిన్నారులకు భోగి పండ్లు పోసే కార్యక్రమం నిర్వహించారు.













# హరి నామంతో మారు మోగిన బందరు..





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** తెలుగు వాళ్ళ సంస్కృతి సాంప్రదాయాల సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ జగన్నాథ మందిరం శ్రీ బొబ్బిలి వేణుగోపాలస్వామి గుడి దేవస్థానం ఆధ్వర్యంలో నగరంలో కృ ష్ణ నామాన్ని జపిస్తూ కీర్తనలతో కోలాటం పెద్ద ఎత్తున హరినామ సం కీర్తన జరిగింది.లి ఈ సందర్భంగా గోపూజ నిర్వహించి గోవు వితరణ చేశారు.. చిలకలపూడి ప్రాంతానికి చెందిన రామగాని రత్నారావు ఆనందంతో సంతోషంతో గోవుని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పల్లపాటి సుబ్రహ్మణ్యం, బొమ్మిడి గణేష్, సురేంద్రనాథ్ దాస్, నందగో పాల దాస్ ,తలారి రాంబాబు, ఫణికుమార్, మన్మోహన్ ప్రభు, శ్రీహరి దాస్, మాటూరి సుబ్బారావు, శివనాగ ప్రసాద్, కోలాటం శంకర్ గురువు, ఇస్కాన్ భక్తులు గో ప్రేమికులు పాల్గొన్నారు.







# వైభవం గా కల్యాణ మహోత్సవం



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** అంగరంగ వైభవంగా శ్రీ రంగనాయక స్వామివారి దేవస్థానం నందు శ్రీ గోదాదేవి శ్రీ రంగనాయక స్వామి వారి దివ్య తిరుకళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగినదని దేవాలయ కార్యనిర్వాహణాధికారి కందుల వేణుగోపాలరావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.








## ఆర్గనైజింగ్ సెక్రటరీ గా వెంకట సుబ్బారావు



**మచిలీపట్నం, కలంకౌంటర్ :** కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీగా తిరివీధి వెంకట సుబ్బారావు ని నియమించినట్లు ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు సన్నిధి నాగ సాయి శ్రీనివాస్ ఒక ప్రకటన లో తెలిపారు.















Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/694644, Phone No.9346935672, kalamcounter@gmail.com